జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com



శనివారం | 14-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 124 పేజీలు: 8 వెల : రూ.7




# ఇంతన్నాడంతన్నాడే...!

* గతుకులమయంగా శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు
* అడుగు ముందుకు.. మూడడుగులు వెనక్కి చందంగా రోడ్డు పనులు
* హామీలకే పరిమితమైన ప్రజాప్రతినిధులు
* రహదారిపై మరమ్మతులకు గురవుతున్న వాహనాలు
* వారం రోజులుగా ట్రాఫిక్‌జామ్
* అవస్థలు పడుతున్న వాహనచోదకులు, ప్రయాణికులు



**శ్రీకాకుళం, సెప్టెంబరు 13 (వార్త):** ఎన్నికల ముందు ఒకవైపు చంద్రబాబు, మరోవైపు పవన్ కళ్యాణ్. మరోవైపు కింజరాపు రామ్మోహన్‌నాయుడులు.. శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు విషయమై అప్పటి వైసీపీ ప్రభుత్వంపైనే, స్పీకర్‌పైన, రెవెన్యూ మంత్రిపైన విమర్శలు చేశారు. పది కిలోమీటర్లు రోడ్డు వేసుకోలేని అసమర్ధ నాయకులని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని ప్రగల్భాలు పలికారు. వీరి మాటలను, ఎన్నికల హామీలను చూసి కూటమి ప్రభుత్వం వస్తే శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డుకు మోక్షం కలుగుతుందని భావించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు దాటిపోయింది. ఇంతవరకూ ఈ రోడ్డు పనులు ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మారింది. ఈ రోడ్డును శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పరిశీలించారు. ఇక ఆమదాలవలస ఎమ్మెల్యే ... మిగతా 3లో



# గంజాయి రహిత.. జిల్లాగా మారుద్దాం



* ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం
* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* జిల్లాలో యాంటీ డ్రగ్ కమిటీలు
* ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 13 (వార్త):** డ్రగ్స్, గంజాయి రహిత ప్రాంతంగా జిల్లాను మార్చేందుకు, యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే వాటి విని యోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యం, సంబంధిత శాఖల మధ్య సమన్వయం, పరస్పర సహకారంతోనే ఇది సాధ్యమవుతుందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓఆర్‌డీ) కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డితో కలసి ఆయన మాట్లాడారు. జిల్లాలో గంజాయి, ఇతర డ్రగ్స్ వాడకాన్ని అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం, వాటికి సంబంధించిన ఫిర్యాదుల నమోదు, అలాగే డి-అడిషన్ కేంద్రాల సేవలకి టోల్ ఫ్రీ నెంబర్ 14446 పని చేస్తున్నదని పేర్కొన్నారు. తమ సమస్యలు, ఫిర్యాదులు ఈ నెంబర్ ద్వారా తెలియజేయవచ్చన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో డి-అడిక్షన్ సెంటర్‌ను కూడా పూర్తిస్థాయిలో నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని రంగస్థల కళాకారులు, ఎన్జీవోల సహకారంతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. గంజాయి విక్రయాలు, వినియోగం జరగకుండా కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కేవీ మహేశ్వర్‌రెడ్డి చెప్పారు. ఈ ఏడాది గంజాయి విక్రయిస్తున్న 50 మందిపై సస్పెక్ట్ షీట్, ఏడుగురిపై రౌడీ షీట్ తెరిచామన్నారు. యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి, 184 కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ఈ ఏడాది ఇప్పటి వరకు 391 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, 17మంది నిందితులను అరెస్టు చేసినట్టు వివరించారు. గంజాయి వ్యాప్తిని మరింతగా అరికట్టేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం ఎంతో అవసరమని అన్నారు. సమావేశంలో ఆర్డీవోలు సిహెచ్ రంగయ్య, భరత్ నాయక్, డీఎస్పీలు సిహెచ్. వివేకానంద, శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ బి.మీనాక్షి, జిల్లా వ్యవసాయ అధికారి కే. శ్రీధర్, డిటిసి చంద్రశేఖర్ రెడ్డి, అటవీ శాఖ, డ్రగ్ కంట్రోల్, విద్యాశాఖ, పోలీస్ ఇన్స్పెక్టర్లు, రవాణా, ఆర్టీసీ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ), అధికారులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం
శనివారం 14 సెప్టెంబరు 2024


## 'రవీంద్రభారతి'లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

**పాతపట్నం, సెప్టెంబర్ 13 (వార్త):** స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో శుక్రవారం ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యలు 150మంది వరకూ పాల్గొన్నారు. విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు, వస్త్రాలంకరణ ఆకట్టుకుంది. కుటుంబ పెద్దలను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్ తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహణ వల్ల చిన్నారులకు కుటుంబ వ్యవస్థపై గౌరవం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.





## కలెక్టర్‌ను కలిసిన విజిలెన్స్ ఎస్పీ

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 13 (వార్త):** శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ ఎస్పీగా బర్ల ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమం దించారు. అలాగే జిల్లా క్రైమ్ ఆదనపు ఎస్పీగా పి.శ్రీనివాసరావు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు ఎస్పీ శ్రీనివాస రావు ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వరరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈయన ప్రస్తుతం కాశీబుగ్గ సబ్ డివిజన్ డీఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తూ పదోన్నతిపై (క్రైమ్) అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.

## నౌపడ ఎస్ఐగా నారాయణస్వామి

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 13(వార్త):** నౌపడ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నారాయణస్వామి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నౌపడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే స్టేషన్ కు వచ్చి తెలియజేయాలన్నారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలని కోరారు.

## గార ఎస్ఐగా జనార్ధన్

**గార, సెప్టెంబర్ 13 (వార్త):** గార ఎస్ఐగా రెల్ల జనార్ధన్‌ను ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి నియమించారు. ఆయన గతంలో బూర్జ, పాలకొండ, జి.సిగడాం, వంగర, సంతకవిటి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం అనకాపల్లి సీపీఎస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. అక్కడి నుంచి గారకు బదిలీ అయింది.

## శ్రీకాకుళం రూరల్ ఎస్ఐ వాసుదేవరావుకు వీఆర్

శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 13 (వార్త)ం శ్రీకాకుళంరూరల్ పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ వాసుదేవరావుకు వీఆర్‌లోకి పంపిస్తూ ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు. అలాగే ఎచ్చెర్ల ఎస్ఐగా సందీప్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

## మెప్మా పీడీగా రమణ

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్ 13(వార్త):** శ్రీకాకుళం మెప్మా పీడీగా విధులు నిర్వహిస్తున్న ఎం.కిరణ్ కుమార్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శ్రీకాకుళం మెప్మా కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న ఎస్వీ రమణ శుక్రవారం మెప్మా పీడీగా బాధ్యతలు స్వీకరించారు.

# నిబంధనల మేరకే జర్నలిస్టులకు ఇళ్ల వట్టాలిచ్చాం

### * మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు

**పలాస, సెప్టెంబర్ 13(వార్త):** పలాస నియోజకవర్గం పరిధిలో పని చేస్తున్న జర్నలిస్టులకు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిబంధనల మేరకే ఇళ్ల వట్టాలు అందించడం జరిగిందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల కష్ట సుఖాలపై తనకు పూర్తి అవగాహన ఉందని, అందుకోసం వాళ్లకు ఒక ఆస్తి ఉండాలనే ఉద్దేశంతో ఎల్‌పిసి ఇళ్ల పట్టాలను ప్రభుత్వ నిబంధనలు మేరకే అందించామన్నారు. దీని కోసం ప్రభుత్వ భూమిని గుర్తించి దానిని బాగు చేసి లేఅవుట్లు వేసి ఇళ్ల వట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. స్థలం కేటాయించినప్పుడు అందరికి సమానంగా వచ్చే అవకాశం లేదని, కొంత తక్కువ, ఎక్కువ ఉంటుందన్నారు. దీనిపై అప్పటి కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్‌తో చర్చించి వాళ్ల రిజిస్ట్రారులో జర్నలిస్టుల పేర్లు నమోదు చేసి తహశీల్దార్ సంతకంతో కూడిన వట్టాలను జర్నలిస్టులకు ఇవ్వడం జరిగిందన్నారు. వీటిని ఎవరైనా రద్దు చేస్తామంటే కక్షసాధింపు చర్యగానే భావించాలని, రద్దు చేసే అవకాశం ఎవరికి లేదని, దీనిపై జర్నలిస్టులు న్యాయస్థానాలను ఆశ్రయించినా వారి వైపే న్యాయం నిలుస్తుందన్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అవయవ దాత కుటుంబాన్ని ఆదుకున్న ఉషారాణి

**సంతబొమ్మాళి, సెప్టెంబర్13 (వార్త):** టెక్కలి పంచాయతీ కార్యాలయ పరిధిలో కాంట్రాక్ట్ ఎలక్ట్రిషన్‌గా పనిచేసిన బొమ్మాలి బాలరాజు గత నెల 31న విద్యుత్ స్తంభం పైనుంచి జారిపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. రాగోలు జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయ్యాడు. కుటుంబ సభ్యులు బాలరాజు అవయవాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. బాలరాజు తాను చనిపోతూ మరో నలుగురికి ప్రాణం పోశాడు. మృతి చెందిన బాలరాజు మండలంలో గొల్ల సీతాపురం గ్రామానికి చెందినవాడు. మృతుడిది రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. బాలరాజు మృతితో భార్య, చిన్న పాప రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకున్న టెక్కలి శ్రీ వీరాంజనేయ యువజన సేవా సంఘం అధ్యక్షుడు, జనసేన నాయకుడు ముడిదాన పూర్ణచంద్ర రాయల్ జన్మదిన సందర్భంగా పూర్ణచంద్ర సతీమణి ముడిదాన ఉషారాణి.. మృతుడు బాలరాజు భార్య ధనలక్ష్మి, కుమార్తె ప్రవీణకు అండగా నిలిచేందుకు ముందుకువచ్చారు. చిన్నారి ప్రవీణ పేరున సుకన్య సమృద్ధి యోజన కింద ప్రతి సంవత్సరానికి రూ. 5 వేలు చెల్లించడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ తన భర్త జన్మదినం సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. 15 సంవత్సరాలు పాటు చిన్నారికి ప్రవీణకు అండగా నిలుస్తామని తెలిపారు.



# మీకోసంకు 16 ఫిర్యాదులు

**పలాస, సెప్టెంబరు 13 (వార్త):** ప్రజలు వారి సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువస్తే చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం చూపడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి అన్నారు. కాశీబుగ్గ, పలాస పరిసర ప్రాంత ప్రజలు కోసం శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)కు 16 ఫిర్యాదులు వచ్చాయి. ఈ వినతులను ఎస్పీ పరిశీలించారు. తక్షణమే ఆ ఫిర్యాదులను పరిష్కరించా లని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు

**మాజీ మావోయిస్టు కుటుంబానికి న్యాయం చేయాలి**

2011 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మాజీ మావోయిస్టు దున్న కేశవరావు జనజీవన స్రవంతిలో కలసిపోయారు. అప్పటికీ ఆయనపై రూ.లక్షల రివార్డు ఉండేది. కేశవరావు పోలీసుల వద్ద లొంగిపోయారు. మాజీ మావోయిస్టు కేశవరావు దయనీయ పరిస్థితి, ఆయన కుటుంబం పడుతున్న వేదనను ఎస్పీ దృష్టికి ఎమ్మెల్యే గౌతు శిరీష తీసుకువెళ్లారు. కేశవరావు తల్లి కాములమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. జనజీవనస్రవంతిలో కలిసిన వారికి ఇస్తున్న ప్రోత్సాహం కేశవరావు కుటుంబానికి ఇవ్వాలన్నారు. జైలులో 14 సంవత్సరాలు ఉంటే అటువంటి వారిని విడుదల చేసే అవ కాశం ఉందని, దానికి కూడా కేశవరావు అర్హులేనని, మానవతా దృక్పదంతో ఆయన వివరాలు పరిశీలించి న్యాయం చేయాలని ఎస్పీని ఎమ్మెల్యే కోరారు. దీనికి ఎస్పీ స్పందిస్తు తన ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్య తీసుకువెళ్తామని స్పష్టం చేశారు.





## రామ్మోహన్ నాయుడు ఎన్నిక పట్ల హర్షం

### జామియా మసీదులో ప్రార్థనలు

**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్13 (వార్త):** ఆసియా, పసిఫిక్ సభ్యదేశాల చైర్మన్‌గా కింజరాపు రామ్మోహన్నాయుడు ఎన్నిక కావడం పట్ల ముస్లిం సామాజికవర్గ నేతలు, మత పెద్దలు హర్షం ప్రకటించారు. శ్రీకాకుళం నుంచి ఎంపిగా వరుసగా మూడుసార్లు ఎన్నికై కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రిగా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడుకు 40దేశాలతో కూడిన ఆసియా పసిఫిక్ సభ్యదేశాల ఛైర్మన్ పదవి వరించడం శ్రీకాకుళం జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని జి.టి రోడ్‌లో గల జామియా మసీదు (పెద్ద మసీదు) లో రామ్మోహన్ నాయుడు పేరిట జామియా మసీదు ఇమామ్, ఖాజీ అబ్దుల్ వహాబ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే రామ్మోహన్ నాయుడు అంచెలంచెలుగా ఎదుగుతూ ఉన్నతస్థాయికి చేరుకోవడం అభినందనీయమన్నారు. రామ్మోహన్ నాయుడు హయాంలో జిల్లా మరింత అభివృద్ధి జరగాలని వారు ఆకాంక్షించారు. రామ్మోహన్ నాయుడుకు ఆసియా, పసిఫిక్ సభ్యదేశాల ఛైర్మన్ పదవి లభించడం పట్ల టీడీపీ నగర మైనార్టీ అధ్యక్షుడు షేక్ నిజాముద్దీన్, ప్రధానమంత్రి 15 సూత్రాల అమలు కమిటీ పూర్వపు సభ్యుడు బహదూర్ భాషా, జిల్లా టిడిపి మైనార్టీ నాయకులు ఎండి రఫీ, జనసేన జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, హుస్సేన్, అదిల్, రహ్మాన్, నాని, కరీమ్, షఫీ, రషీద్, ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.


## బోన్‌మారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కి ఆర్థిక సహకారం



**శ్రీకాకుళం టౌన్, సెప్టెంబర్13(వార్త):** బోన్‌మారో వ్యాధితో బాధపడుతున్న ఆమదాలవలస మండలానికి చెందిన కుద్దిరాం గ్రామ వాస్తవ్యుడు అల్లు హరి కుమార్తె అల్లు భవాని డిస్ప్లాస్టిక్స్ సింద్రోమ్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నది. వైద్యుల సూచన మేరకు బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయవలసి ఉంది. వీటికి సుమారు 20 లక్షల వరకు ఖర్చు అవుతున్నందున కుటుంబ సభ్యులు ఆర్థిక పరిస్థితి దయనీయ స్థితిలో ఉంది. శ్రీకాకుళం మున్సిపల్ కాంట్రాక్టర్స్ వారి స్నేహితులు సంయుక్తంగా రూ.75,500లను సేకరించి శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ చేతుల మీదుగా పాప తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు స్పందించి వైద్యానికి అవసరమైన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సమకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రెడ్డి గిరిజ శంకర్, గొండు శ్యామ్, శ్రీకాకుళం మున్సిపల్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## పెట్టుబడి సాయం అందించండి

**పలాస, సెప్టెంబర్13(వార్త):** అన్నదాతలకు తక్షణమే పెట్టుబడి సహాయం కింద 20వేల రూపాయలు అందించాలని జీడి రైతు సంఘం నాయకులు తెప్పల అజయ్ కుమార్ శుక్రవారం మాకన్నవల్లి గ్రామ సచివాలయం ఇన్చార్జ్ డిజిటల్ అసిస్టెంట్ సోనుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఖరీఫ్, రబీ సీజన్లలో కరువు, తుఫాన్లులతో నష్టపోయిన వంటలకు బీమా వరిహారం అందించాలని, ఉచిత వంట బీమా అమలు చేయాలని, జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, జీడికి మద్దతు ధర ప్రకటించి జీవో విడుదల చేయాలన్నారు. అలాగే తిత్లీ తుఫాన్లో నష్టపోయిన జీడి, కొబ్బరి రైతులకు అందని 7 వేలమందికి వరిహారం అందించాలని, 2లక్షల వరకు రైతు రుణాలు రద్దు చేయాలని, కొబ్బరి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు గార రుద్రయ్య, రాపాక చిన్నారావు రత్నాల తేజేశ్వరరావు, జుత్తు కిలోర్, నాగు, జీవనరావు, తెన్చల కూర్మారావు, సౌర బీరాస్వామి పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోండి



**నరసన్నపేట, సెప్టెంబరు 13 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నాయకులు వారణాసి రమేష్, బెవర శివ తెలిపారు. శుక్రవారం నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక బోర్డు ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో చొరవ తీసుకుని గర్భిణీల ఆరోగ్యం కోసం ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.



## ఎన్టీఆర్ గృహాల రీసర్వే

**పాతపట్నం, సెప్టెంబర్13(వార్త):** ప్రహరాజపాలెం గ్రామంలో ఎన్టీఆర్ గృహాలను హౌసింగ్ ఇన్స్పెక్టర్ వై సీతారామరాజు, సచివాలయ ఇంజనీర్ సయ్యద్ హజ్మీర్ రీసర్వే నిర్వహించారు. 2014 -19 సంవత్సరాల మధ్య అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. 2019లో అధికార మార్పిడి కారణంగా ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద వచ్చిన ఇళ్లకు బిల్లులు మంజూరు చేయలేదని, అందుకు గాను 2014-19 ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద నమోదైన లబ్ధిదారుల వివరాలను, గృహ నిర్మాణాల స్థితిగతులను, బిల్లుల యొక్క వివరాలను ప్రస్తుత ప్రభుత్వ ఆదేశాల మేరకు హౌసింగ్ అధికారులు నమోదు చేస్తున్నారు. ఈ సర్వేలో అధికారులతో పాటు టిడిపి కార్యకర్తలు లింగుమహంతి శ్రీదేవి, రావాడ కృష్ణ, జాడ తేజేశ్వరరావు, యర్లంకి గీత, స్థానికులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బిల్లులు మంజూరుకు పరిశీలన

**నరసన్నపేట, సెప్టెంబరు 13 (వార్త):** బొరిగివలస గ్రామంలో గత టీడీపీ ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న 12 హౌసింగ్ బిల్లులను శుక్రవారం మాజీ సర్పంచ్ దామోదర నరసింహులు, టీడీపీ నాయకులు తంగి తారక్, పల్లి సీతారాం వెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిందన్న ఉద్దేశంతో వైసీపీ ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయలేదన్నారు. అటువంటి ఇళ్లను గుర్తించి ఇప్పుడు వాటికి బిల్లులు మంజూరు చేస్తామన్నారు.

## వసతి గృహం ప్రారంభం



**పాతపట్నం, సెప్టెంబర్13(వార్త):** నీలమణి దుర్గా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పాతపట్నం మండలం సీతారాంపల్లి గ్రామానికి చెందిన పడ్డ లోకేశ్వరావు, కరుణ దంపతులు నిర్మించిన వసతి గృహన్ని స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు శుక్రవారం ప్రారంభించారు. ముందుగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. వసతి గృహాన్ని నిర్మించిన లోకేశ్వరరావు దంపతులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వాసుదేవరావు, రికార్డ్ అసిస్టెంట్ సుదర్శనరావు, పాతపట్నం మండల తెదేపా అధ్యక్షుడు పైల బాబ్జి, సిర్ల ప్రభాకరరావు, గోకవలస అశోక్, బాబూరావు, సురేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

**సారవకోట, సెప్టెంబరు 13 (వార్త):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇంటి గోడ కూలిపోయి ఒకరు మృతి చెందిన ఘటన సారవకోట మండలంలో చోటుచేసుకుంది. సారవకోట రెల్లివీధికి చెందిన కోటిపల్లి వీరయ్య (62) బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా ఒక్కసారిగా గోడ పడిపోవడంతో తీవ్ర గాయాలు పాలయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం విషమించటంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కకడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.


## విశాఖ స్పోర్ట్స్ స్కూల్‌కు దివ్య ధాత్రి

**నరసన్నపేట, సెప్టెంబరు 13 (వార్త):** వాలీబాల్ పోటీలలో ప్రతిభ కనపరిచి విశాఖ స్పోర్ట్స్ స్కూలుకు తమ పాఠశాల విద్యార్థిని ఎంపిక అయిందని తామరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల టీచర్ పైడి వెంకటరావు తెలిపారు. గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని దివ్యధాత్రికి ఘనంగా సత్కరించారు. నరసన్నపేట మండలం తామరపల్లికి చెందిన విద్యార్థినిని ఆదుకుంటామని లైన్స్ రీజియన్ ఛైర్మన్ వున్న రంగ తెలుపుతూ కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## అధికారుల సమన్వయంతోనే గ్రామాభివృద్ధి

**నరసన్నపేట, సెప్టెంబరు 13 (వార్త):** అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని సీఐఆర్డీ నుంచి వచ్చిన కే.నాగరాజు తెలిపారు. శుక్రవారం నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆయన స్థానిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో పర్యటించేటప్పుడు అక్కడ ఉన్న సమస్యలను గుర్తించి దాని నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సచివాలయాలతో పాటు పాఠశాలలను పరిశీలిస్తూ ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

# గణనాథునికి ఎమ్మెల్యే బగ్గు పూజలు



**నరసన్నపేట, సెప్టెంబరు13(వార్త):** వరసిద్ధి వినాయక నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా నరసన్నపేట పట్టణంలో జగన్నాధపురం, శివనగర్ కాలనీ వీధుల్లో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సందర్శించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని ఎమ్మెల్యే అందజేశారు.

### 101 కేజీల లడ్డు ప్రసాదం గణపతికి నివేదన

**జలుమూరు, సెప్టెంబరు 13 (వార్త):** శ్రీముఖలింగం గ్రామంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఘనంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామానికి చెందిన తర్ర లింగమూర్తి అనే భక్తుడు ఏకదంతుడికి 101 కేజీల లడ్డు ప్రసాదాన్ని తయారు చేయించి గణనాయకునికి నివేదనగా అర్పించారు. ఈ క్రమంలో స్థానిక కమిటీ నిర్వాహకులతో పాటు గ్రామస్థులు లింగమూర్తిని అభినందించారు.

### 1500 మందికి అన్నదానం

టెక్కలిపాడు కాలనీలో శివ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏడు రోజులుగా వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 1500 మందికి




అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేశారు.

### కుంకుమ పూజలు

**సారవకోట, సెప్టెంబరు 13 (వార్త):** నౌతల గ్రామంలో వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవం సందర్భంగా ఏడో రోజు గ్రామంలో భక్తులు శుక్రవారం కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వరసిద్ధి వినాయక లడ్డు వేలం పాట, నిమజ్జనం కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తంపర సురేష్, గొర్లె దుర్గ ప్రసాద్, చౌదరి తిరుపతి తెలియజేశారు.

# మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి సీదిరి పరామర్శ

**మందస, సెప్టెంబర్13 (వార్త):** మందస మండలంలో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించారు. మఖరజోల గ్రామానికి చెందిన వాయలపల్లి ఢిల్లేశ్వరరావు, నల్ల సరస్వతి, లింబుగాం గ్రామానికి చెందిన నర్తు దుర్గయ్య, మండల దాలమ్మ మరణించడంతో వారి కుటుంబాలను అప్పలరాజు పరామర్శించి, ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పి, సంతాపం తెలిపారు. కాగా, బహడపల్లి గ్రామానికి చెందిన సాలీన జోగారావు రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆయనకు కూడా పరామర్శించారు. ఆయనతో పాటు ఎంపీపీ దొక్కరి దానయ్య, మాజీ ఎంపీటీసీ మామిడి కృష్ణారావు, సనపల కామేశ్వరరావు, బమ్మిడి భూపతి తదితరులు పాల్గొన్నారు.





## సొండిపూడిలో హిందీ దివస్

**మందస, సెప్టెంబరు 13 (వార్త):** మందస మండలంలోని పొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు హిందీ అ ఆకృతిలో కూర్చొని ఆకట్టుకున్నారు. హిందీ ఉపాధ్యాయుడు కె.వెంకటరమణను సత్కరించారు. కార్యక్రమంలో ఎస్.అప్పారావు, నగిరి కరుణాకర్, ఎస్.నారాయణరావు, టి.చంద్రశేఖరరావు, ఆర్.చంటిబాబు, ఎస్.విజయ్, వై.తులసీదాసు, బి.జ్యోత్స్న, ఎం.ఇందిర, వై.జయరాం తదితరులు పాల్గొన్నారు.



## నరసన్నపేటలో హిందీ దినోత్సవం

**నరసన్నపేట, సెప్టెంబరు 13 (వార్త):** హిందీ భాష గొప్పదని స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు అన్నారు. మాతృభాషతో పాటు హిందీని కూడా నేర్చుకోవాలన్నారు. స్థానిక బోర్డు స్కూల్లో శ్రీకాకుళం నెహ్రూ యువ కేంద్ర ప్రోత్సాహంతో మూలపేట వివేకానంద యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో హిందీ బాషా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

# ఇంతన్నాడంతన్నాడే..!

(మొదటిపేజి తరువాయి)

కూన రవికుమార్ సైతం ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేయాలని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విన్నవించారు. అయినప్పటికీ రోడ్డు నిర్మాణం ఒక్క అడుగు కూడా ముందుకుసాగలేదు. ఇటీవల కురిసిన వర్షానికి శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస వెళ్లే రహదారిలో వాకలవలస నుంచి కొత్తరోడ్డు అధ్వానంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణమంటే వాహనచోదకులు హడలిపోతున్నారు. ఈ రోడ్డు నరకానికి నకలుగా మారింది. కొత్తరోడ్డు సమీపంలో మోకాలి లోతు గోతులు ఏర్పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. భారీ వాహనాలు ఈ రోడ్డులో ప్రయాణిస్తూ గోతుల్లో దిగబడిపోతున్నాయి. దీనివల్ల ట్రాఫిక్ జామ్ అవుతోంది. వారం రోజులుగా ఇదే పరిస్థితి ఈ రోడ్డులో నెలకొంది. వర్షం పడితే గోతుల్లో నీరు, ఎండలు కాస్తే ఈ రోడ్డులో ధూళితో నిండిపోయివుంటుంది. రాగోలు, కొత్తరోడ్డువాసులు ఎదుర్కొంటున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. రోడ్డుకు ఆనించి నివాసముంటున్న ప్రజలు ఈ దుమ్మూ, ధూళి బారిన పడిన శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస వెళ్లేందుకు సుమారు ముప్పావుగంట పడుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. ఈ రోడ్డు పనులకు గాను కాంట్రాక్టర్ రూ.22 కోట్ల పనులు చేపట్టినప్పటికీ ఇంకా రూ.14కోట్లకుపైగా వైసీపీ ప్రభుత్వం బకాయి పడింది. దీంతో పనులు నిలిచిపోయాయి. టీడీపీ ప్రభుత్వం వచ్చినవెంటనే బిల్లులు చెల్లిస్తామని పనులు చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించినా ఆయన బిల్లులు ఇవ్వనిదే పనులు చేయలేనని చేతులు ఎత్తేశాడు. ఇకనైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఈ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసేలా చూడాలని ప్రయాణికులు, వాహనచోదకులు కోరుతున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు తిప్పలు

**పాతపట్నం, సెప్టెంబర్ 13 (వార్త):** కూటమి ప్రభుత్వంలో అన్నదాతలు తీవ్ర అవస్థలు పడుతున్నారని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్బికేల ద్వారా గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మాదిరిగా ఎరువులు సరఫరాను ప్రస్తుత ప్రభుత్వం చేయకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎరువులు సరఫరా చేయకపోవడంతో ప్రైవేట్ డీలర్ల వద్ద రైతన్నలు ఎరువులు కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గతంలో రైతులు వరినాట్లు వేయకముందే జగనన్న ప్రభుత్వం పెట్టుబడి సహాయంగా వారికి అందజేసిన రైతు భరోసా నిధులతో వారికి కావలసిన విత్తనాలు, ఎరువులు మొదలగునవి కొనుగోలు చేసేవారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతులు అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

# ఏచూరి సీతారాం మృతి పార్టీకి తీరని లోటు

**మందస, సెప్టెంబరు 13 (వార్త):** సీపీఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏచూరి సీతారాం మృతి తీరని లోటని వక్తలు అన్నారు. మందస పట్టణంలో ఏచూరి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలను ఐక్యం చేసి ప్రజాస్వామ్యం పరిరక్షించడంలో తన వంతు కృషి చేశారన్నారు. విద్యార్థి దశ నుండి వామపక్షాల్లో వచ్చి, సీపీఎంలో ప్రధాన కార్యదర్శిగా చివరి క్షణం వరకు దేశ ప్రజల క్షేమం కోసం కృషి చేశారన్నారు. ఏచూరి లేని లోటు చాలా బాధాకరమన్నారు. మందస బస్టాండ్లో కళాసీ నాయకులు, వ్యాపార సంఘ నాయకుడు గోపాలకృష్ణ, సీపీఎం నేత దిలీప్ కుమార్.. ఏచూరికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు ఆర్.దిలీప్ కుమార్, ఎస్.వల్లభ, ఎస్.చిరంజీవి కళాసీ సంఘ నాయకులు అల్లాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### ఏచూరికి నివాళి

**కొత్తూరు, సెప్టెంబరు 13 (వార్త):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల. ప్రసాద్, సీనియర్ నాయకులు ఎం.అప్పారావు అన్నారు. శుక్రవారం కొత్తూరు మండల కేంద్రంలో ఆయన సంస్మరణసభ నిర్వహించి సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే రాజకీయాల వైపు వచ్చారని జె.యన్.యు లాంటి విద్యా సంస్థను వామపక్ష ఉద్యమాల వైపు నిలిపారని కొనియాడారు. బహుభాష కోవిధుడని ప్రపంచ కమ్యూనిస్టు మేధావులలో ఒక్కరని అన్నారు. నేపాల్ సంక్షోభ సమయంలో అక్కడ ప్రభుత్వ ఏర్పాటుకు సలహాలు ఇచ్చిన దాంట్లో పాత్ర పోషించారని, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఒక తాటి మీదికి రావడంలో కీలక పాత్ర పోషించారని, మంచి పార్లమెంటరియన్ అని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, యన్. అప్పన్న, తెల్లన్న, దుర్గారావు, యం.అప్పారావు, రమేష్, మిన్నారావు, త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపు నిర్వహణకు ప్రజాభిప్రాయ సేకరణ

**జలుమూరు, సెప్టెంబరు 13 (వార్త):** మండలంలోని అందవరం, దొంపాకలో ఇసుక ర్యాంపు నిర్వహణకు సంబంధించి గురువారం ఆర్డీఓ రంగయ్య ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. గ్రామంలో ర్యాంపు నిర్వహించేందుకు ప్రజల నుంచి అభిప్రాయలను తీసుకుని వాటిని రికార్డు చేశారు. కొందరు ర్యాంపు నిర్వహించడం వల్ల కలుగు నష్టాలను తెలిపారు. మరికొందరు ర్యాంపు నిర్వహిస్తే పని దొరుకుతుందని తెలిపారు. ముందుగా గ్రామానికి అవసరమైన వసతులు కల్పించి, ప్రధానంగా అందవరం బ్రిడ్జిని నిర్మించమని తెలిపారు. ర్యాంపులకు అనుమతులను ఇచ్చేందుకు అంగీకారం ఉందా లేదా అనేది తెలుసుకుని కలెక్టర్కు నివేదిక సమర్పిస్తామని ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి రాగాన శ్యామ్, గోవిందరావు, ఆర్.రాంబాబు, అధికారులు, ఎమ్మార్వో లక్ష్మీ నారాయణ, ఈఈ రామానాయుడు, ఏజీ వంశధారరెడ్డి, హరీష్, ఎస్సై అశోక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

**జలుమూరు, సెప్టెంబరు13 (వార్త):** లింగాలపాడు గ్రామంలో శుక్రవారం వరసిద్ధి వినాయకుని ప్రాంగణంలో హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన వాన వామనుమూర్తి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐ.సింహాచలం జె.లక్ష్మీ నరసింహ శాస్త్రి పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

**మందస, సెప్టెంబరు13 (వార్త):** మందస మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో వీఓఏల రివ్యూ మీటింగ్ను నిర్వహించారు. ఏపీఎం గొడబ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతీ వీఓఏ గ్రామ సంఘము పరిధిలో ఉన్న అంగన్వాడీ సెంటర్ లో పోషణ్ అభియాన్ కార్యక్రమాలు ఈనెల 30వ తేదివరకు జరుగుచున్నాయని, వీఓఏలు అందరూ కార్యక్రమంలో హాజరు అవ్వాలని, ప్రతీ వీవో పరిధిలో న్యూట్రి గార్డెన్స్, కిచెన్ గార్డెన్స్ పెంచుకోవాలని వీఓఏ, సీసీలకు సూచించారు. కాయగూరలు కిచెన్ గార్డెన్స్ లో పండించుకోవటానికి పదివేలు రూపాయలు చొప్పున మన మహిళా సభ్యులకు రుణాలు స్త్రీనిధి ద్వారా అందిస్తున్నామని, ఇంకా ఎవరికయినా అవసరం మేరకు రుణాలు మంజూరు అవుతాయని వీఓఏలకు తెలిపారు. ఉమెన్ లెడ్, పీఎంఈజిపి, పీఎంఫ్ మ్ఈ, ఓన్డిసి మొదలగు రుణాలు టార్గెట్స్ రుణాలు వీఓఏలు, సీసీలు పూర్తి చెయ్యాలని ఏపీఎం ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు, వీఓఏలు, అకౌంటెంట్ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు

**మందస, సెప్టెంబరు13 (వార్త):** మండలంలోని హరిపురం-2 సెక్టార్ పరిధిలో గల జగన్నాథపురం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు జరిగాయి. సీడీపీఓ కె.వసుంధరాదేవి మాట్లాడుతూ 0 నుంచి 6 సంవత్సరాల వరకు గల పిల్లలకు సరైన పోషకాహారం అందివ్వాలన్నారు. వ్యక్తిగత, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు బి.మంగమ్మ, పి.జయలక్ష్మి, సీహెచ్ రామలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివస్

**వంగర, సెప్టెంబర్ 13 (వార్త):** అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హిందీ దినోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు పలు భాషా పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు ఖండాపు జగదీశ్వరి, హిందీ ఉపాధ్యాయులు జీ ఠాగూర్, ఉపాధ్యాయులు బహుమతులు పంపిణీ చేశారు.

## వెయ్యి మందికి అన్న సమారాధన

**గార, సెప్టెంబరు 13 (వార్త):** సుగ్గుదాలి నాయుడుపేటలో వరసిద్ధి వినాయక నవరాత్రుల సందర్భంగా శుక్రవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం కమిటీ సభ్యులు నిర్వహించారు. సుమారు 1000 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోటిడ్డి యశ్వంత్ రెడ్డి, కల్లి ఎర్రన్న రెడ్డి కోటెడ్డి ప్రతాపరెడ్డి, కల్లి కృష్ణారెడ్డి, భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## జీడి సాగుకు ఉచితగా మొక్కలు పంపిణీ చేస్తాం
### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 13 (వార్త):** జిల్లాలో జీడి సాగు చేస్తున్న రైతులకు ఉచితంగా జీడి మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంత్రి అచ్చెన్న క్యాంప్ కార్యాలయంలో మంత్రి చేతుల మీదుగా ఉద్యానవ శాఖకు రూ 1.50లక్షలు సంతబొమ్మాళి జీడి ఉత్పత్తిదారుల సంఘంకు ఆర్థిక భరోసా నగదు రూపంలో అందించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జిల్లాలో 150 హెక్టార్లలో జీడి సాగు చేస్తున్న రైతులు అందరికీ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రత్నాల ప్రసాదరావు ఆధ్వర్యంలో 30 వేల మొక్కలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, దీనికి ప్రతి ఒక్క జీడి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే జీడి రైతులకు సబ్సిడీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం సాగు పరికరాలు అందజేయడానికి సిద్ధంగా ఉందని, మరి కొద్ది రోజుల్లో ఈ కార్యక్రమం శ్రీకారం చుడతామన్నారు. జీడి, వ్యవసాయ రైతులకు అన్ని రకాల పరికరాల కోసం నిధులు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఉద్యానవన శాఖ అధికారిణి సునీత, ఎహెచ్వో మంగమ్మ శంకర్ దాసు, మాధవి, మాజీ సర్పంచ్లు కె.కాంతారావు, మెండ అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులకు గురికాకుండా జరభద్రం

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 13 (వార్త):** ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన ప్రజలు అంటు వ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్తలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళ, నందిని నౌపడ పీహెచ్సీ పరిసర ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం వల్ల డయేరియా, టైఫాయిడ్ వ్యాప్తి చెందుతాయన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని బయట ఆహారంకు దూరంగా ఉండాలని, వేడి చేసిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పిల్లలు వర్షపు నీటిలోకి వెళ్లడం వలన దగ్గు జలుబు జ్వరం ఇన్ఫెక్షన్కు గురవడంతోపాటు వర్షపు నీటిపారుదల వచ్చి విష జంతువులు బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఆహారం తీసుకునేటప్పుడు ప్రతి ఒక్కరూ చేతులను శుభ్రపరుచుకోవాలన్నారు. ఎవరికైనా అంటువ్యాధుల లక్షణాలు కనబడితే సమీపంలోని హెల్త్ సెంటర్లో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్లు విజ్ఞప్తి చేశారు.

## ఆధ్యాత్మిక వైపు మొగ్గు చూపాలి

**వజ్రపుకొత్తూరు, సెప్టెంబర్ 13 (వార్త):** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత యువకులు ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం గోవిందపురం పిల్లి వీధిలో వినాయక మండపాలను ఆమెను సందర్శించి గణనాథునికి పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గోవిందపురం మాజీ పి.హెచ్.సి చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ పాల్గొన్నారు. గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ గణేశుని ప్రసాదాన్ని కృష్ణార్జున టీం సభ్యులు తీసుకువెళ్లి పంపిణీ చేశారు.




## వరద బాధితులకు విద్యార్థుల సాయం

**వంగర, సెప్టెంబర్ 13 (వార్త):** వంగర మండల కేంద్రంలో ఉన్న వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల విద్యార్థులు వరద బాధితులకు సహాయం చేసేందుకు శుక్రవారం విరాళాలు సేకరించారు. ఇటీవల విజయవాడలో కురిసిన వర్షాలకు సర్వస్వం కోల్పోయిన ప్రజానీకానికి ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల విద్యార్థులు తమ దాతృత్వం చాటుకున్నారు. శుక్రవారం పాఠశాల విద్యార్థులు తాము ఖర్చుల కోసం దాచుకున్న పాకెట్ మనీని పాఠశాల ఆవరణలో ఏర్పాటున చేసిన విరాళాలు డబ్బాలో వేశారు. పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి రూ.10వేలు సేకరించారు. యాజమాన్య సభ్యులు కనగల పారి నాయుడు, బి ఈశ్వరరావు, యం నేతాజీ మాట్లాడుతూ విద్యార్థులకు తోటి వారికి సహాయం చేయలనే భావన కలిగించేందుకు ఈకార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ నగదును రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల యూనియన్ ఏపీ ఎస్ ఎస్ ఏ (అప్సా) ద్వారా ముఖ్యమంత్రికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చక్రపాణి, రమేష్ పాల్గొన్నారు.

## సారవకోటలో పారిశుధ్య పనులు

**సారవకోట, సెప్టెంబరు 13 (వార్త):** సారవకోట గ్రామంలో పారిశుధ్యం మెరుగు పర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ శంకర్ బాబు, పంచాయతీ కార్యదర్శి సింహాచలం అన్నారు. గ్రామంలో పలు వీధుల్లో ఉన్న మురుగు నీటి కాలువల్లో పూడికలు తొలగించారు. ఇటీవల కురుసిన వర్షాలకు పూడికలు పేరుకుపోవడంతో మురుగు నీరు రోడ్డు పైకి చేరిపోయింది. దీంతో కాలువలలో ఉన్న పూడికలు తొలగించారు.

## శిథిలావస్థలో ప్రయాణికుల విశ్రాంతి భవనం

**పోలాకి, సెప్టెంబరు13 (వార్త):** చల్లభంద గ్రామం వద్ద ఏర్పాటుచేసిన ప్రయాణికుల విశ్రాంతి భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ప్రయాణికులు విశ్రాంత భవనంలో కూర్చోవాలంటే భయ పడుతున్నారు. ఎప్పుడు ఎవరి మీద పడిపోతుందో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు గ్రామాల వారికి ఇదే విశ్రాంతి భవనం కావడంతో నూతన భవనం నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రాణ నష్టం ప్రమాదం జరగకముందే సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

**సారవకోట, సెప్టెంబరు13 (వార్త):** విద్యార్థులు చట్టాలపైన అవగాహన కల్పించుకోవాలని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జె శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం సారవకోట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు, ఫోక్సో చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా బాలికలు చైతన్యవంతం కావాలన్నారు. ఎస్సై అనిల్ కుమార్, ఎంఈఓ ఎంవి రమణ పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలి

**జలుమూరు, సెప్టెంబరు 13 (వార్త):** సీజనల్ వ్యాధులు వస్తున్న సందర్భంగా వాటి నివారణకు అవగాహన పరచుకోవాలని జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ సత్యవతి తెలిపారు. శుక్రవారం ఉదయం జలుమూరు మండలం పెద్దదూగాం పంచాయతీలో స్థానిక గ్రామస్తులకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. తప్పనిసరిగా ఇంట్లో తయారు చేసుకున్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని తెలియజేశారు. అలాగే రోజుకు ఐదు లీటర్ల నీటిని తాగాలని అప్పుడే వ్యాధులు దూరం అవుతాయని అన్నారు.

## విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు

**నరసన్నపేట, సెప్టెంబరు 13 (వార్త):** శ్రీరాంపురం ఎంపీపీ స్కూల్లో శుక్రవారం కంటి వైద్యులు డా.వి బి జి రాజు విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఆకుకూరలు తినాలని, ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. ఏ విటమిన్ గల ఆహార పదార్థాలు ప్రతిరోజు తీసుకోవడం వల్ల కంటికి మంచిదని చెప్పారు.

## ఇళ్ల బిల్లులపై ఇంటింటి సర్వే

**వజ్రపుకొత్తూరు,సెప్టెంబరు 13 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలం 2014-2019 సంవత్సరంలోఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం కింద మంజూరైన ఇళ్లకు సంబంధించిన పెండింగ్లో ఉన్న బిల్లులను లబ్ధిదారులకు అందజేస్తామని ఎంపీడీవో ఈశ్వరమ్మ అన్నారు. శుక్రవారం కొత్తపేట, కొమరల్తాడ గ్రామాల్లో లబ్ధిదారులు వద్దకు వెళ్లి ఇంటింటి సర్వే చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాల్లో ఎక్కువ మందికి లబ్ధిదారులు ఇళ్ల బిల్లులు అందలేదని, త్వరలో సర్వే పూర్తి చేసి బిల్లులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు అంబటి శ్రీను, చింత రాజు, టిడిపి నాయకులు గోవింద్, పాపారావు, మత్స్య శాఖ ఫీల్డ్ ఆఫీసర్ కొండ నాగరాజు, ఏఎఫ్ఎఫ్ రంగారావు, సాగర్ మిత్ర సునీత, గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413